

1
శ్రీ లక్ష్మీ ప్రొడక్షన్స్
రాజు వెడలె
ఈస్ట్‌మన్ కలర్
దర్శకత్వం: తాతినేని రామారావు
నిర్మాత: ఎ. పూర్ణచంద్రరావు
లక్ష్మీ ఫిలింస్

శోభన్‌బాబు, జయసుధ, జయప్రద, సత్యనారాయణ, రాజబాబు, మురళీమోహన్

సాక్షి రంగారావు, నూతననటుడు : 'బాబు', కాకరాల, భుజంగరావు, మల్లాది, పి.జె. శర్మ, మాలి, హనుమంతాచారి, జి.యస్. స్వామి, భీమరాజు, చలపతిరావు, సీతారాం, గణేశ్, ఏచూరి, సూర్యచంద్రరావు, శ్రీరాజ్, అప్పారావు, మోతుకూరి సత్యం, సువాసు, నారాయణ, రామభద్రరావు, పండరీబాయి, మంజుల, కల్పనారాయ్, విజయబాల, మాస్టర్ శ్యాంసుందర్, బేబిబుజ్జి, డాన్సరు: అనుపమ. అతిధినటులు: ప్రభాకరరెడ్డి, రావుగోపాలరావు, కొమ్మినేని శేషగిరిరావు

సాంకేతిక నిపుణులు :

కథ : బాల మురుగన్   మాటలు : సత్యానంద్

పాటలు : ఆచార్య ఆత్రేయ

నేపధ్యగానం : పి. సుశీల, ఎస్. పి. బాలసుబ్రహ్మణ్యం, మాధవపెద్ది, రమేష్

పాటల రికార్డింగ్, రీ-రికార్డింగ్ : ఎ. ఆర్. స్వామినాధన్ (విజయా గార్డెన్స్)

ప్రోసెసింగ్ : జెమినీ కలర్ లేబొరేటరీ, మద్రాస్

స్టిల్స్ : యం. సత్యం (జైహింద్ స్టూడియో)

పబ్లిసిటీ : అల్పనా

ప్రెస్ పబ్లిసిటీ : లక్ష్మి పబ్లిసిటీస్

స్టంట్స్ : మాధవన్

మేకప్ : నాగేశ్వరరావు, రాజశేఖరం, అప్పారావు, సుబ్బయ్య

దుస్తులు : బి. నారాయణరావు

నృత్యం : హీరాలాల్

సహకార దర్శకుడు : కె. వి. రావు

సహాయ దర్శకుడు : ఎమ్. నందకుమార్

కూర్పు : కె. కృష్ణస్వామి, బాలు

కళ : జి. వి. సుబ్బారావు

డైరెకర్ ఆఫ్ ఫొటోగ్రఫీ : యం. కన్నప్ప

నిర్మాత :	సంగీతం :	స్క్రీన్‌ప్లే-దర్శకత్వం :	విడుదల :
ఎ. పూర్ణచంద్రరావు	**కె. వి. మహదేవన్**	**తాతినేని రామారావు**	**లక్ష్మి ఫిలింస్**

కధా సంగ్రహం . . . .

రాజు వెడలె .... రవితేజము లలరగ అని వినని తెలుగు వారుండరు ....
అలా వచ్చిన రాజు ఆ వూళ్లో జనానికి ఒక రాత్రి మాత్రం వినోదం కల్పించి
మర్నాడు వెళ్ళిపోతాడు.

కాని —

శ్రీ లక్ష్మీ ప్రొడక్షన్స్ వూహించిన రాజు ? అలా కాదు.

ఆ వూళ్లో పేరుమోసిన పెద్ద మనిషి - ధనపతి. ఆయనను అంతా "నల్ల ధనపతి" అంటారు. ఆయన పేరులో ధనాన్ని పెట్టిన తల్లిదండ్రులు - ఆయనకు ధనాన్ని మాత్రం ఇవ్వలేదు. దూరపు బంధువులను ఆశ్రయించాడు. రాబందులా పీడించాడు. డబ్బు కాజేశాడు. పెద్ద పెద్ద ఫ్యాక్టరీలకు, పెద్ద పెద్ద బంగళాలకు - పడవంత కారుకు అధిపతి అయ్యాడు. అక్రమాలూ, అన్యాయాలూ ఎన్నో చేశాడు. అమాయకుల ప్రాణాలు తీశాడు. అభాగినుల మాంగల్యాలు తెంచాడు. అవినీతికి రూపంగా నిలిచాడు. ఆయనకు ఎదురులేదు. ఆయన మాటకు తిరుగులేదు.

కాని - అతనికి ఎదురు నిలిచి, అతని రహస్యాలను పట్టుకుని, అతని గుట్టు బయట పెట్టాడు ఆ రాజు ....

ఆ వూళ్లో శాంతి, సౌఖ్యాలు నిలబెట్టాడు - ఆ రాజు ....

● పాటలు ●

పాట నెం. 1 రచన : ఆత్రేయ

గాయకులు : యస్. పి. బాలసుబ్రహ్మణ్యం

రాజు వెడలె రభసకు
రాజు వెడలె రవితేజము లలరగ
కుడి ఎడమల డాల్ కత్తులు మెరయగ -
రాబందుల గుండెలు దడదడలాడగ ॥రాజు॥

చట్టం నేనే - న్యాయం నేనే
అట్టే వాగితే దేశం నాదే
నేనంటే మీరేమనుకున్నారు ?
మీకందరికి నేనుమ్మడి పేరు ॥రాజు॥

మేకవన్నె పులులందరిచేత ఆకులు వేయిస్తా
ఆకలి మేసే పేద మేకను పులిగా మారుస్తా
పని నెగ్గొట్టే సోమరిపోతుల భరతం పట్టిస్తా
మనిషి చెమటకు మంచిమెదడుకు ఖరీదు పెంచేస్తా ॥రాజు॥

గద్దెను డబ్బుతో కొనేవాళ్ళను గాడిద నెక్కిస్తా
గాడిదనైనా నిజాయితీవుంటే గద్దెకు రప్పిస్తా
కడుపున దాచిన నలుపంతా కక్కించేస్తా
తలుపులు తాళాల్లేని యిళ్ళను కట్టించేస్తా ॥రాజు॥

పాట నెం. 2 రచన : ఆచార్య ఆత్రేయ

గాయకులు : యస్. పి. బాలసుబ్రహ్మణ్యం

పటపటపట పటలాడించింది
పెటపెటలాడే చిన్నది
కడకొక్క పిట్టయినా పడలేదు
నువ్వు వలలోన పడకుండ తప్పలేదు ....

అద్దాల మేడలో అపరంజి బొమ్మా
అడవంటె ఏంటో తెలిసెనా అమ్మ
ఎలుగుబంటి సంగతి ఎరగవల్లె వున్నది
కన్నెపిల్ల కంటబడితే కౌగలించుకుంటుంది ॥పటపట॥

ఆడపిల్లకెందుకీ తుపాకులూ తూటాలూ
ఓరచూపు చాలును ఒక్క నవ్వు చాలును
విసిరిచూడు మగసింహం పడే పాటులు
వెర్రెత్తి నీ ముందు తిరుగుతుంది గింగిరాలు ॥పటపట॥

పట్టబోయి పట్టుబడిన చిట్టిపిట్టా
వలలోన చిక్కావా వలపులో పడ్డావా
తెలుసుకోలేవు నువ్వు ఈ క్షణాన
తెలుస్తుంది రాత్రికి - తెలుస్తుంది పొద్దున ॥పటపట॥

పాట నెం. 3 రచన : ఆచార్య ఆత్రేయ
గాయకులు : ఎస్. పి. బాలసుబ్రహ్మణ్యం, పి. సుశీల

రాజా : అమ్మ నీ - అమ్మ నీ సోకుమాడ
ఏం సిగ్గు - ఏం సిగ్గు
నిన్న మొన్న లేనిదీ - ఏమైందీ పొద్దు ?
రాధ : అమ్మ నీ - అమ్మ నీ సోకుమాడ
ఏం ముద్దు ? ఏం ముద్దు ?
నిన్న మొన్న లేనిదీ - ఏమైందీ పొద్దు ?
రాధ : వయసేమో నీ పైపై మొగ్గుతున్నది
మనసేమో జంకుతో తగ్గుతున్నది
రాజా : సొగసు లోలోపలే గొణుగుతున్నది
చూపులలో ఆ శోభ తొణుకుచున్నది
రాధ : అందుకే ఈ సిగ్గు
రాజా : అందుకే ఈ ముద్దు
ఇద్దరూ : అందుకే మనకిది తొలిపొద్దు ॥అమ్మనీ॥
రాజా : చిగురాకు బుగ్గల్లో ఎంత సిగ్గు
వగలమారి ఒళ్లువిరుపు లెంతముద్దు
రాధ : అదురుతున్న పెదవులకు ఎంత సిగ్గు
అక్కడే ఆడుకునే నీ చూపులెంత ముద్దు
రాజా : చిదిమి చూడు ఈ సిగ్గు
రాధ : వొదిగిచూడు ఓ ముద్దు
రాజా : రమ్మన్న రాదు మళ్ళీ తొలిపొద్దు ॥అమ్మనీ॥
రాజా : ఇవ్వాలని ఉరుకుతుంది పడుచుతనం
ఇవ్వలేక నసుకుతుంది కన్నెతనం
రాధ : పదారేళ్ళదాక నేను నాకె సొంతము
అదేమాట అనలేను ఈ క్షణము
రాజా : అందుకే ఈ సిగ్గు
రాధ : అందుకే ఈ ముద్దు
ఇద్దరూ : అందుకే మనకిది తొలిపొద్దు తొలిపొద్దు
॥అమ్మనీ॥

పాట నెం. 4 రచన : ఆచార్య ఆత్రేయ

గాయకులు : పి. సుశీల, యస్. పి. బాలసుబ్రహ్మణ్యం

రాజేష్ : తోడేస్తున్నావు ప్రాణం తోడేస్తున్నావు
సొగసులతో ఆ సొగసుల నిగనిగతో

రాధ : తొలిచేస్తున్నావు గుండెను తొలిచేస్తున్నావు
చూపులతో, ఆ చూపుల తూపులతో

రాజేష్ : మల్లెపువ్వులు, అగరువత్తులు మతిపోగొట్టినవి

రాధ : కమ్మని తావి, చల్లనిగాలి కలవరపెట్టినవి

రాజేష్ : నీలి నింగిలో నిండు జాబిలి నిప్పులు చెరిగింది

రాధ : చల్లచల్లని వెన్నెల సూదుల జల్లే కురిసిందె
॥తోడేస్తున్నావు॥

రాజేష్ : పయసు పొంకము వగల బింకము
వదలొద్దని పిలిచింది

రాధ : గుండె విరిచి నిండుమగసిరి వుండలేనని
వురికింది

రాజేష్ : పెదవీ పెదవీ తనువూ తనువూ ఒకటై పోవాలి

రాధ : ఉదయం నుంచీ వుదయం వరకూ క్షణమే
అనిపించాలి ॥తొలిచేస్తున్నావు॥

పాట నెం. 5 రచన : ఆచార్యఆత్రేయ

గాయకులు : యస్. పి. బాలసుబ్రహ్మణ్యం

చిక్ చిక్ చిక్ చిక్ చిక్కావు నాకు
చిక్కుల్లో పడ్డావు టక్కరి బాకు
నీ టక్కులన్ని సాగుతాయి అనుకోకు
నీ తిక్క వదిలిపోతుంది ఒక రోజు ఇది తొలి రోజు
హలో - ఓల్డ్ మెన్ ! జాయిన్ ఐసే
ఇందరి చెమటను కొందరి సెంటుగ
మార్చే ఫ్యాక్టరీ నిలబడదు
ఆకలి మంటతో ఆవిరియంత్రం
నడపాలంటే వీల్లేదు
పాత రోజుల బూజు దులిపి, బైటపడితే బతుకుతావు
పాటుపడే ఈ మనుషులతోటి కలిసివస్తేనే వుంటావు
॥చిక్ చిక్॥

మై పూర్ బ్రదర్స్ - అండ్ పూర్ సిస్టర్స్
పేదవాడుగా పుట్టడమే - నీ
నేరం కాదు డియర్ బ్రదర్
పిరికివాడుగా బతకడమే-మహాపాపము-హియర్ హియర్

ఊకదంపుడు ఊర నాయకుల ఊరేగింపకు హియరాష్టర్
ఓటంటే, ఒక నోటనుకుంటే వస్తాడెవడో లోఫర్
అండర్‌స్టాండ్ ॥చిక్ చిక్॥
యూ ఎక్స్‌ప్లాయిటర్ ! లిజెన్ టు మి !
వీళ్ళే మనకు భాగస్వాములు
వీళ్ళే యికపై పాలకులు
అన్నెం పున్నెం ఎరుగని వీళ్ళు
ఆగ్రహమొస్తే కార్చిచ్చులు
జాతిమతాల గోతులు పూడ్చి
నీతులు కొత్తవి రాస్తారు
జాతిపిత మన బాపూ చెప్పిన
సమతా జగతిని తెస్తారు

పాట నెం. 6 రచన : ఆచార్య ఆత్రేయ

గాయకులు : యస్. పి. బాలసుబ్రహ్మణ్యం

మాధవపెద్ది, రమేష్

తాత తాతా తాత, పీత పీతా పీత
ముంజెకాయ మూతా ! కొడవలెట్టి కోతా
నంజు నా చేతా - నీ వీపు మోతా
చల్ చల్ గుర్రం - చలాకి గుర్రం
గుర్రమేమొ గుడ్డిది - దానాకు దొడ్డది
తన్నబోయి తానే వెల్లగిల్ల పడ్డది
సిరి సిరి బొజ్జ - చెరువంత బొజ్జ
దొంగ కూళ్లు తిన్నది బుడగల్లే వుబ్బింది
తొక్కు తొక్కావంటే నిజం కక్కుతుంది
తాండవ కృష్ణా తారంగం - కాళీమర్ధన తారంగం
అనాధ వెటుల అయినావు బాబూ
తాత తరిమి వేసెనా - తండ్రి విడిచి వెళ్లెనా
కన్నతల్లికే నువ్వు భారమై పోతివా ?
కాదు కాదు బాబు - కటిక నిజం చెప్పనా
కాసులున్న వాళ్ళ పనీ కాపురాలు తీయుటే
పట్టిలాగు మీసాలు - బైటపెట్టు మోసాలు
గుండు సున్నగ కొట్టించు - బొగ్గు నామాల పెట్టించు
తాటాకులనూ కట్టించు - గాడిదపైన ఎక్కించు ॥తాత॥

శ్రీలక్ష్మి ప్రొడక్షన్స్



రాజు వెడలె

ఈస్ట్‌మన్ కలర్

దర్శకత్వం: తాతినేని రామారావు నిర్మాత: ఎ. పూర్ణచంద్రరావు

